క్లుప్తంగా

టీఎన్జీవోస్ గ్రామీణ యూనిట్ ఎన్నిక

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ యూనియన్ నిర్మల్ గ్రామీణ యూనిట్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు వి.ప్రభాకర్ అన్నారు. అధ్యక్షుడిగా జి.విక్రంరాజ్, కార్యదర్శిగా కె.అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా తోట రాజేందర్, రమణారావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా బండారి శ్రీదేవి, జె.దీపిక, సంయుక్త కార్యదర్శిగా సంజీవరెడ్డి, కోశాధికారిగా మోహన్, ప్రచార కార్యదర్శిగా మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులుగా కిష్టారెడ్డి, సూర్యనారాయణ, కీర్తిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా శ్రీరామ్ శ్రీనివాస్ వ్యవహరించగా కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సురేందర్ పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు పెంచాలి

కుంటాల : గ్రామాల్లోని నర్సరీల్లో బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలని డీఎల్‌పీవో శివకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అంబకంటితండాలో నర్సరీని పరిశీలించారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సైతం సంరక్షించాలని సూచించారు. వారి వెంట ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం, కార్యదర్శి సతీశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైబర్‌నేరాలపై ఏఎస్సై గంగారాం నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వినాయక్‌రెడ్డి, సిబ్బంది రామారావు, శ్రీధర్‌రెడ్డి, సతీశ్ ఉన్నారు.

పూర్వవిద్యార్థి సాయం

తానూరు: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తానూరుకే చెందిన పూర్వవిద్యార్థి దొంతుల పోశెట్టి తన వంతుగా 175 మంది విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. అనంతరం పోశెట్టిని ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. అంబాదాస్, హిందువాహినీ నాయకులు రెంజర్ల ప్రసాద్, ఉపాధ్యాయులు ఆయుబ్, లక్ష్మి, కవిత విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి చేయూత



వేదికను ప్రారంభిస్తున్న డీఈఓ, దాత లక్ష్మణ్

సారంగపూర్: మండలంలోని ధని ఉన్నత పాఠశాలలో ధని గ్రామానికే చెందిన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ తన సొంత ఖర్చులు రూ.60వేలతో నిర్మించిన వేదికను మంగళవారం డీఈవో రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు లయన్స్ క్లబ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను డీఈఓ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆయిటి చందు, సెక్టోరియల్ అధికారి కరుణ ఉన్నారు.

మహాలక్ష్మి మండల పూజ

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని బంగల్పేట్ కాలనీలో పునర్నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మంగళవారం మండల పూజ కార్యక్రమాన్ని పూజారి భానుమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం గణపతి, కలశపూజ, పంచామృతాభిషేకం యజ్ఞం, కుంకుమార్చనలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ కొడుకుల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, కౌన్సిలర్లు బిట్లింగు నవీన్, రమాదేవి పద్మాకర్, కోఆప్షన్ సభ్యులు చిలుక గోవర్ధన్, జల్దర మణ, గంగయ్య, మనోజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

భైంసాటౌన్: విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోనుకావద్దని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, పరీక్షా పే చర్చ కోఆర్డినేటర్ తాలోడ్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సుభద్రవాటిక శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ పరీక్షా పే చర్చపై ప్రసంగిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, ప్రధానాచార్యులు దేవేందర్, తదితరులు ఉన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్‌చైన్‌గేట్: విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా వారిలో ధైర్యం నింపేందుకు ప్రధాని మోదీ 'ఎగ్జామ్ వారియర్స్'ను ప్రారంభించారని బీజేపీ సీనియర్ నాయకుడు మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్‌లో జుమేరాత్‌పేట్ హైస్కూల్‌లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరమేశ్వర్, స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ నాంపల్లి శశిరాజు వర్మ, పలువురు నాయకులు శ్రావణ్, శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా జాతర

- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ
- ఆకట్టుకున్న కార్యక్రమాలు



వేదికపై విద్యార్థుల నృత్యం



ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ఖానాపూర్: పట్టణంలోని వీరాంజనేయ శివసమాజ్‌లోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం జాతర వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు రామకృష్ణశర్మ, శశిధర్‌శర్మ, మల్లేశ్ బృందం ఆధ్వర్యంలో సాయిబాబాకు మహాకుంభాభిషేకం, శ్రీ శివపార్వతులు, లక్ష్మీనారాయణుడి కల్యాణం, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదానం, భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీవీరాంజనేయ శివసాయి సమాజ్ ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, సభ్యులు పండితులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

సుమారు 50వేల మంది హాజరు..

జాతరకు సుమారు 50 వేలకు పైగా భక్తులు హాజరై బాబాను దర్శించుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక కళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక భజనలు, విద్యార్థుల నృత్యాలు అలరించాయి. 50 క్వింటాళ్ల పైచిలుకు బియ్యంతో మహా అన్నదానం జరిగింది. అనంతరం ఉట్టి కొట్టుడు, పల్లకీసేవ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. ఈసందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఆవరణలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు పెద్దఎత్తున దుకాణాలు ఏర్పాటు చేశారు. ఉదయం జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



వేడుకలకు హాజరైన భక్తులు

తోపాటు మాజీ ఏపీపీఎస్సీ సభ్యుడు రవీందర్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ప్రముఖులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందించి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అంకం రాజేందర్, కొక్కుల ప్రదీప్, కమిటీ సభ్యులు రాథోడ్ రామునాయక్, రాచమల్ల రాజశేఖర్, ద్యావతి రాజేశ్వర్, శ్రీనివాస్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా మార్కండేయ జయంతి



భైంసాలో వేడుక నిర్వహిస్తున్న పద్మశాలీలు



లక్ష్మణచాందలో పల్లకిసేవలో పద్మశాలీలు



ఖానాపూర్: తిమ్మాపూర్ సంఘ భవనంలో..

భైంసాటౌన్: పట్టణంలోని వినాయక్‌నగర్ పద్మశాలి సంఘ భవనంలో భక్తిశ్రద్ధలతో మార్కండేయ మహర్షి జయంతి నిర్వహించారు. మార్కండేయుడి చిత్రపటానికి పూజలు చేశారు. సంఘం పట్టణాధ్యక్షుడు సట్లవార్ మహేశ్ మాట్లాడుతూ పట్టణంలో మార్కండేయ మందిర నిర్మాణం కోసం దేవాదాయ శాఖ నుంచి రూ.40లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. సంఘ సభ్యులు నర్సింగ్‌రావు, సాదుల కృష్ణదాస్, లింగురాం తదితరులు ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. పూజలనంతరం అన్నదానం చేశారు. గణేశ్, నారాయణ, రవి, బాబన్న పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షులు భోజారాం, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. ధర్మపురి చిలుక, నారాయణ, రాజన్న, ముత్తన్న, రామస్వామి, సాయి, శంకర్, సాయిచరణ్, శ్రీనివాస్, రమణ, నవీన్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో మార్కండేయుని డోలారోహణం నిర్వహించారు. బీజేపీ నాయకులు పవార్ రామరావుపటేల్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌనిక, పద్మశాలి సంఘం మండల కన్వీనర్ గంగాధర్, సభ్యులు శ్రీనివాస్, నవీన్, నారాయణ నర్సయ్య ఉన్నారు.

లక్ష్మణచాంద: లక్ష్మణచాందలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పల్లకీసేవ చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వర్, పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు బిట్లింగ్ నారాయణ, ఉపసర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, పద్మశాలి సంఘం సభ్యులు జే.శ్రీనివాస్, రాములు , లక్ష్మినారాయణ, శ్రీధర్, రజినీకాంత్ పాల్గొన్నారు.

కుంటాల : మండలంలోని కల్లూర్‌లో మార్కండేయ జయంతి నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో ఆ సంఘం మండల కన్వీనర్ గుడ్డేటి గంగాధర్, సభ్యులు శ్రీనివాస్, నవీన్, నారాయణ, నర్సయ్య పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలో తిమ్మాపూర్, ఖానాపూర్ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మార్కండేయ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. తిమ్మాపూర్ సంఘంలో శివభక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూజలు చేశారు. సాయినగర్‌లోని మార్కండేయస్వామి ఆలయంలో ఖానాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు భక్తులు పాల్గొన్నారు.



కుభీర్‌లో పాల్గొన్న పద్మశాలి సంఘం సభ్యులు

తానూరు: మండల కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. ముందుగా పింటు మహారాజ్ ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో తహసీల్దార్ వెంకటరమణ పూజలు నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు భూమన్న, పోశెట్టి, పూజారి నర్సయ్య, సంతోశ్, శ్యామ్, నర్సింలు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలు పరిశీలన

లక్ష్మణచాంద: సోన్ మండలం న్యూవెల్మల్‌లో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నయనారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగామణి, వైద్యులు సమత, వైష్ణవి, వీడీసీ సభ్యులు శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండలకేంద్రంలో ఈనెల 19న ప్రారంభమైన కార్యక్రమంలో 550 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందించారు. మండల ఇన్‌చార్జి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్యాంరావు, వైద్యులు శ్రీకాంత్, లక్ష్మణ్, ప్రత్యూష, సిబ్బంది శివక్రిష్ణ, గంగామణి, యాస్మిన్, సుగుణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



న్యూవెల్మల్‌లో పరిశీలిస్తున్న నయనారెడ్డి

ముధోల్: మండలంలోని ఆష్ట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ సుఖన్య రమేశ్ పరిశీలించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది పలువురికి కంటి పరీక్షలు చేసి మందులు, అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం'

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్‌చార్జి మదాసు స్వామియాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఓబీసీ నిర్మల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు బీసీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. బీసీ సబ్ ప్లాన్ 2017లో అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.బీసీలను మోసం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నిర్మల్ పట్టణ అధ్యక్షులు పాతర్ల గణేశ్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం నారాయణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి

భైంసాటౌన్: కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి స్వామియాదవ్

ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్‌చార్జి మదాసు స్వామియాదవ్ అన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగె భోజన్న అధ్యక్షతన మంగళవారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓబీసీ కమిటీలు గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ పటిష్టతకు ఐక్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో అమరవేణి నర్సాగౌడ్, నాగనాథ్, మల్లేశ్, సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

కుంటాల : మండలంలోని లింబా(కే) గ్రామంలో మంగళవారం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను సర్పంచ్ మోరె ఆనంద్ రావుపటేల్ ప్రారంభించారు. గెలుపోటములు సహజమని.. క్రీడాస్ఫూర్తి చాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సునందగిరీష్, ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి, కార్యదర్శి గంగాప్రసాద్, సాయన్న, రాందాస్, అశోక్, కిషన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

భైంసాటౌన్: భైంసా పట్టణ నాయీబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని బీజేపీ నియోజకవర్గ నాయకులు పవార్ రామారావ్‌పటేల్ సన్మానించారు. మంగళవారం ఈ మేరకు వారిని కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. వారి వెంట తూము దత్తు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

లోకేశ్వరం: మండలంలోని కనకాపూర్‌లో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, అబ్దుల్లాపూర్ ఎస్‌బీఐ మేనేజర్, జిల్లా కోఆర్డినేటర్ వినయ్, సర్పంచ్ తదితరులు ఉన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

లక్ష్మణచాంద: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని బాబాపూర్ సర్పంచ్ కొమ్ము శ్రీవిద్య అన్నారు. మంగళవారం మండలంలోని బాబాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం నిర్వహించారు. వరల్డ్ విజన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ బ్రహ్మన్న, సుధాకర్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని పంచాయతీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. బాలికల దినోత్సవం సందర్భంగా పలువురు మాట్లాడారు. ఆడపిల్లలంటే వివక్ష చూపకుండా మగవారితో సమానంగా ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. సర్పంచ్ మీర, ఎంపీటీసీ పోసానిబాయి, ఉప సర్పంచ్ విక్రమోద్దీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లోపాలను సవరించాలి

కడెం: ఉపాధ్యాయ బదిలీ మార్గదర్శకాల్లో లోపాలను సవరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో వారు మాట్లాడారు. మార్గదర్శకాల్లో పాఠశాలల వారీగా కేటగిరీలు కేటాయిస్తూ, సర్వీసు పాయింట్లను ప్రస్తావించాలని కోరారు. రాజేశ్‌నాయక్, భిక్షపతి నాయక్, లక్ష్మణ్, రవీందర్ పాల్గొన్నారు.

రాజురాలో ఉచిత పశువైద్యశిబిరం

ఖానాపూర్: మండలంలోని రాజురా గ్రామంలో మంగళవారం పశువైద్యశిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి దీప్తి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. డాక్టర్ విజయ్‌కుమార్, చిన్నం రవి, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఏలేటి' పర్యటన

సారంగపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. బీరవెల్లి, వంజర్, తాండ్ర, వైకుంఠాపూర్, కంకెట, ప్యారమూర్, మలక్‌చించోలి, సిర్పెల్లి, దుప్యాతండా, రాంసింగ్‌తండా, కుప్టితండా గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం పార్టీ నాయకుల కోసమే పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకునేలా చేపట్టాల్సిన చర్యలపై సీనియర్ నేతలతో చర్చించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, దిలావర్‌పూర్ జెడ్పీటీసీ రమణారెడ్డి, రాజేశ్వర్, రాంశంకర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.



మలక్‌చించోలిలో మాట్లాడుతున్న మహేశ్వర్‌రెడ్డి

ప్రజాసమస్యల పరిష్కారానికే సమావేశం

దస్తురాబాద్: ప్రజాసమస్యల పరిష్కారానికే మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీపీ సింగరి కిషన్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన దస్తురాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. మనఊరు–మనబడి కింద మండలంలో ఎంపికైన పాఠశాలల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎంఈవో మధుసూదన్ అన్నారు. మండలంలోని దేవునిగూడెం, అకొండపేట, మున్యాల తండాల్లో నిర్వహించిన కంటివెలుగు శిబిరాల్లో 598 మందికి కంటి పరీక్షలు చేసి 95 మంది కళ్లద్దాలు అందించామని ఆరోగ్య విస్తరణాధికారి వేణుగోపాల్ తెలిపారు. అధిక విద్యుత్ బిల్లులపై ఫిర్యాదులు రావడంతో ఏసీడీ చార్జీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఇన్‌చార్జి ఏడీఈ కొశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ప్రజాప్రతినిదులు కూడా ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామాల్లో



మాట్లాడుతున్న ఎంపీపీ సింగరి కిషన్

గుడుంబా నియంత్రణకు పటిష్టంగా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవి అన్నారు. మండలంలో ఏడు కేసులు నమోదు చేసి 10 మందిని బైండోవర్ చేశామన్నారు. అనంతరం ఆయా శాఖలపై సమీక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆత్మ వైస్ చైర్మన్ అప్పని రాజు, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు సంతోశ్, ఎంపీవో అనిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'ప్రజాసంక్షేమం కోసమే కేసీఆర్ ఆరాటం'

సారంగపూర్: ప్రజల సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ ఆరాట పడుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీరవెల్లి గ్రామంలో మంగళవారం పద్మశాలి సేవాసంఘ భవనం ప్రారంభోత్సవ అనంతరం స్థానిక మార్కండేయ ఆలయంలో ధ్వజస్తంభారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మార్కండేయ జయంతి సందర్భంగా పూజల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. సారంగపూర్ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రూ.10కోట్లతో అడెల్లి ఆలయం కృష్ణశిలలతో పునర్నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు చందు, మండల అధ్యక్షుడు మాధవరావు, సర్పంచ్ రవీంద్రరెడ్డి, మురళీధర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, ఇస్మాయిల్ ఉన్నారు.



ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

వినాయకుడి జాతరకు వేళాయె..

లక్ష్మణచాంద: మండలంలోని చింతల్‌చాంద గ్రామంలో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడి ఆలయం 12వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. కోరిన కోర్కెలు తీరుతుండటంతో ఇక్కడ గణనాథుడిని మహిమ కల్గినదిగా ఆయా గ్రామాల భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.

నేడు జాతర, రథోత్సవం..

మండలంలోని చింతల్‌చాంద గ్రామంలో బుధవారం వరసిద్ధి వినాయకుడి జాతర జరగనుంది. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం స్వామివారి కల్యాణం, అనంతరం అన్నదానం, సాయంత్రం భక్తుల నడుమ రథోత్సవం నిర్వహిస్తారు. దీనికి గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో వచ్చి స్వామివారికి స్వాగతం పలుకుతారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు గ్రామానికి రావడంతో సందడి నెలకొంది.

కార్యక్రమాలివీ..

బుధవారం ఉదయం ఆవాహిత దేవత పూజ, నిత్య హోమం, స్వామివారి కల్యాణం, రథ హోమం, పూర్ణాహుతి, బలిహరణం, అన్నదానం, వేదోక్త ఆశీర్వచనం, రథోత్సవం, జాతర వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మండలంతోపాటు నిజామాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

చరిత్ర ఇదీ..

చింతల్‌చాంద గ్రామ సమీపంలోని ఓ రైతు తన చేనులో నాగలితో దున్నుతుండగా వినాయకుడి విగ్రహం లభించింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడే పూరిగుడిసె నిర్మించి అందులో విగ్రహం ఉంచి స్వామివారికి పూజలు ప్రారంభించారు. తెలంగాణలో మరెక్కడ ఇంత పెద్ద గణనాథుడి విగ్రహం కన్పించదని గ్రామస్తులు చెబుతున్నారు. 2001లో ఆలయం నిర్మించి ఏటా వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు.



చింతల్‌చాందలో ముస్తాబైన ఆలయం

ఏర్పాట్లు పూర్తి చేశాం



ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా భక్తులకు ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. తాగునీరు, అన్నదానం వంటి కనీస సౌకర్యాలు కల్పించాం. – రాజమణి, సర్పంచ్

వనితాశక్తి నూతన కార్యవర్గాలు



ఎన్నికైన సభ్యులు

భైంసాటౌన్: భైంసాలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధర్మోరక్షతి రక్షితః ట్రస్ట్ అనుబంధ సంస్థ శ్రీ శైవక్షేత్ర వనితాశక్తి నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. భైంసా మండలశాఖలో మూడు సంఘ సభ్యులను ఎన్నుకున్నట్లు ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఐత హైమ, మూడ వాణి తెలిపారు. వనితాశక్తి–1 అధ్యక్షురాలిగా గందె శిరీష, ఉపాధ్యక్షులుగా బృంద, కార్యదర్శిగా సక్కెర్‌వార్ న వ్య, కోశాధికారిగా ముత్యప్‌వార్ శ్వేత ఎంపికయ్యారు. వనితాశక్తి–2 అధ్యక్షురాలిగా రమాదేవి, ఉపాధ్యక్షులుగా దామ్ కొండవార్ సురేఖ, కార్యదర్శిగా ఉమారాణి, కోశాధికారిగా లత, వనితాశక్తి–3 అధ్యక్షురాలిగా రెడిశెట్టి సుప్రియ, ఉపాధ్యక్షులుగా జ్యోతి, కార్యదర్శిగా ధనశ్రీ, కోశాధికారిగా రాఘవి ఎన్నికయ్యారు.

డ్రైవర్స్ డే

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోలో మంగళవారం డ్రైవర్స్ డే సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్మల్ డిపో మేనేజర్ సాయన్న తెల్లవారుజా మున 4 గంటల నుంచి డిపో నుంచి వెళ్లిన ప్రతి బస్సు సిబ్బందికి గులాబీ పువ్వు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.